## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10.07-2018.**

## ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా కారును ఢీకొట్టిన కేసులో నిందితునికి జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.177/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, భవానీపురం ఊర్మిళా నగర్‌కు చెందిన పల్లంటి అచ్యుత్(22)కు ది.10.07.2018న 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరుకు చెందిన గాలేటి వీర వెంకన్న(44) ది.09.07.2018వ తేది ఫిర్యాది తన కుమార్తెను విజయవాడ కె.ఎల్.యు హాస్టల్‌లో జాయిన్ చేయుటకు ఎపి37బిజెడ్4789 నెంబరు గల కారులో విజయవాడ వచ్చి చేర్పించగా అర్ధరాత్రి అవుట వలన విజయవాడలోని లీలా రెడిసెన్సి వద్ద బసచేయుటకు గాను వారి కారును హోటల్ ఎదురు రోడ్డు మార్జిన్‌లో కారును పార్క్ చేయగా అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో ఎపి16ఎక్స్0141 నెంబరు గల ఆటో నడుపుతున్న పై నిందితుడు అజాగ్రత్తగా తన ఆటోను నడిపి కారును వెనుకవైపున గ్రుద్ది ప్రమాదానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.10.07.2018న 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మేజిస్ట్రేట్ శ్రీమతి విజయలక్ష్మి గారు నిందితునకు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---